ఇన్ఫోగ్రాఫిక్

# ది ఆల్కెమిస్ట్: జీవితాన్ని మలుపుతిప్పేది

**మన కలలు మనమే సాధించుకోవాలి**

శాంటియాగో జీవితం మన కలల్ని మనమే తెలుసుకోవాలని నేర్పుతుంది. వాటిని సాకారం చేసుకోవడానికి మనం చేయగలిగినంతా చేయాలి. కలల సాధనలో కొంతమంది మనల్ని అర్థం చేసుకోకపోవచ్చు. కొంతమంది అండగా నిలవొచ్చు. ఏది ఏమైనా ముందుకు సాగాల్సింది మనం మాత్రమే.




**'ది ఆల్కెమిస్ట్' సుప్రసిద్ధ బెజిల్ రచయిత పాలో కొయిలో నవల. ఇందులో కథానాయకుడు శాంటియాగో. ఈజిప్టులో పిరమిడ్ల దగ్గర ఉన్న నిధిని సొంతం చేసుకునేందుకు అతను చేసిన ప్రయాణం, పోరాటం ఈ నవల ఇతివృత్తం. దీని ద్వారా మనం ఎన్నో పాఠాలు నేర్చుకుంటాం.**

**వెనకడుగు వద్దు**

నిధిని సాధించుకునే ప్రయత్నంలో శాంటియాగో సాగించిన ప్రయాణంలో సవాళ్లెన్నో. అయినప్పటికీ అతను వాటికి తలవంచడు. చివరికి తాను కలగన్నది, ప్రయత్నించింది సాధించుకుంటాడు. కాబట్టి, ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు. పరిశ్రమ నుంచి తప్పుకోవద్దు.

**వర్తమానంలో జీవించాలి**

శాంటియాగో వర్తమానంలోనే జీవిస్తాడు. తాను కోల్పోయిన వాటి గురించి, సాధించేవి లేదా సాధించలేని వాటి గురించి చింతించకుండా వర్తమానంలో తనకు దక్కినదాన్ని ఆనందంగా స్వీకరిస్తాడు.

**భయాలను జయించాలి**

రాటుదేలిన వాళ్లను కూడా దారి మళ్లించగలిగే, జడిపించగలిగే బలమైన భావోద్వేగం భయం. దాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు మనల్ని ఏ శక్తీ అడ్డుకోలేదు.

**మనసు మాట వినాలి**

ది ఆల్కెమిస్ట్‌లో హృదయం (మనసు) ముఖ్యపాత్ర పోషిస్తుంది. శాంటియాగో తన మనసు గందరగోళంలో పడినప్పుడు సంయమనంతో ఉంటాడు. కాబట్టి, మనసు మాట వినాలి. దానికి కారణం తెలుసుకోవాలి. దాన్ని జీవితానికి అన్వయించుకోవాలి.

**ప్రయాణం-గమ్యం**

గమ్యమైన నిధి కోసం జరిగే అన్వేషణలో శాంటియాగోకు తాను చేసే ప్రయాణం కూడా ప్రధానమైనదే. కాబట్టి మనం కూడా యాత్రను ఆస్వాదించాలి. అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. గమ్యాన్ని చేరుకోవాలి.

**నమ్మకంలోనే శక్తి**

జీవితంలో నమ్మకం చాలా ప్రధానమైనది. అతీతమైన శక్తి ఒకటి ఉందని, అది అవసరమైన వేళల్లో మనకు మార్గదర్శనం చేస్తుందని నమ్మాలి.

**కంఫర్ట్ జోన్ నుంచి...**

శాంటియాగో జీవితాంతం గొర్రెల కాపరిగా బతకాలనుకుంటే అలాగే బతికేసేవాడు. ఆ జీవితం నుంచి బయటపడి నిధిని సాధించుకునేందుకు అతను తన సురక్షిత ప్రదేశం (కంఫర్ట్ జోన్) నుంచి బయటికి వచ్చేస్తాడు.

**ప్రేమ అవసరం**

శాంటియాగో జీవితం తీసుకుంటే గొర్రె అయినా, తాను ఇష్టపడిన ఫాతిమా విషయంలో అయినా చివరి వరకు అన్నీ ప్రధానంగానే ఉంటాయి. ఏ రూపంలో అయినా సరే ప్రేమ మన కలల్ని సాకారం చేసుకోవడంలో, జీవితంలో మరింత ఉత్తమంగా నిలవడంలో ప్రేరణనిస్తుంది.



